సూర్య
నేటి దినపత్రిక
17వ
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
బుధవారం,10 ఏప్రిల్ 2024


## ఎమ్మెల్యే బాలరాజు దంపతుల ప్రత్యేక పూజలు



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్**
:బుట్టాయిగూడెం మండలం, దుద్దుకూరు గ్రామం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన పోలవరం శాసన సభ్యులు తెల్లం బాలరాజు,ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి బాలరాజు. ముందుగా అందరికి శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.ప్రతి ఒక్కరికి కుటుంబాలు ఆయురారోగ్యాల తో అస్ట యిశ్వర్యాలతో,సుబిక్షంగా ఉండాలని కోరుతూమీకు మీకుటుంబ సభ్యులకు ఉగాది శుభాకాంక్షలు తెలుపుతున్నామన్నారు.



## వృద్ధులకు వస్త్రాలు పంపిణీ చేసిన మహేష్

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక కైకలూరు రోడ్డులోని మాదేపల్లిలో ఉన్న ప్రేమాలయం వృద్ధాశ్రమాన్ని ఏలూరు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ సందర్శించారు. వృద్ధులకు బట్టలు, నిత్యావసర సరుకులు,మధ్యాహ్నం భోజనాలు ఏర్పాటు చేశారు.

# ఉండి టిడిపి ఆత్మీయ సమావేశంలో అలజడి

**కంటతడి పెట్టిన ఎమ్మెల్యే రామరాజు**
**అసెంబ్లీ సీటు త్రిబుల్ ఆర్‌కి కేటాయిస్తారనే సమాచారంతో ఎమ్మెల్యే వర్గీయుల ఆగ్రహం**



**కాళ్ళ, మేజర్‌న్యూస్:** ఉండి అసెంబ్లీ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీటు విషయం సీరియల్ స్టోరీ లాగా మారింది. సిట్టింగ్ ఎమ్మెల్యేలు అందరికీ సీట్లు అన్న టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆ విధానాన్ని మార్చి, ఉండి సిట్టింగ్ ఎమ్మెల్యే మంతెన రామరాజు కు సీటు లేదని చెప్పారనే వార్తలు వ్యాపించడంతో ఆయన వర్గీయులు భగ్గుమన్నారు. కదా మీరు లోని నిర్మల ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉండి నియోజక వర్గ ఆత్మీయ సమావేశంలో ఎమ్మెల్యే మంతెన రామరాజు సుదీర్ఘంగా మాట్లాడారు. మధ్యలో కంటతడి పెట్టారు. దీనితో రామరాజు వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని మండలాల పార్టీ పదవులకు రాజీనామా చేస్తామని అంటున్నారు. అవసరం అయితే గ్రామస్థాయి నుండి కూడా రాజీనామాలకు వెనకాడబోమని చెబుతున్నారు. టిడిపి అధినాయకత్వం ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులును ఉండి టిడిపి సమావేశానికి పంపింది. ఆయన ఎమ్మెల్యే రామ రాజుతో మాట్లాడారు. సమావేశంలో కూడా ప్రసంగించారు. పొత్తుల వల్ల కొంత ఇబ్బంది జరిగిందని, అయినా ఉండి సీటు రామరాజుకే ఇవ్వాలని వారు పార్టీ అధినాయకత్వానికి తెలుపుతా నని, కార్యకర్తలు మరో రెండు రోజులు ఓపిక పట్టాలని గన్ని వీరాంజనేయులు స్పష్టం చేశారు. కాగా టిడిపి అధిష్టానం అన్యాయం చేస్తోందని నాయకులు వాపోయారు. ఇదిలా ఉండగా ముందు గా అడిగితే త్యాగం చేసేవాడినని, నియోజకవర్గం లో ప్రచారం పూర్తి చేసుకున్న తర్వాత సీటు లేదనడం బాధ కలుగుతుందని ఎమ్మెల్యే రామరాజు ఆత్మీయ సమావేశంలో పేర్కొన్నారు. తన నిర్ణయం కుటుంబ సభ్యులతో,పార్టీ కార్యకర్తలతో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామన్నారు. అయితే రాజకీయా లకు దూరంగా ఉండాలనిపిస్తుంది అన్నారు. అయితేత్యాగం చేయం, రామరాజుకి బి ఫారం ఇచ్చే వరకూ విశ్రమించం అని టిడిపి నాయకులు ప్రకటించారు. అధిష్టానం దూతగా వచ్చిన ఏలూరు పార్టీ అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు ఎదుట టిడిపి కార్యకర్తలు, నాయకులు నిరసన వ్యక్తం చేయడం గమనార్హం.

# కలెక్టరేట్‌లో కమాండ్ కంట్రోల్ రూమ్

-గ్రీవెన్స్ కాల్ సెంటర్ (టోల్ ఫ్రీ నెం.1950), 94910 41435
-టోల్ ఫ్రీ నెం.1800 233 1077
-సామాజిక మాధ్యమాలు, వీడియోల ద్వారా ప్రచారాలపై నిఘా




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ఎన్నికల కమిషన్ నిబంధనలను అనుసరించి జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ ఏలూరు కలెక్టరేట్‌లో ఎన్నికల కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని అందరికీ తెలియజేయడం,ఎన్నికలలోనిబంధనలను అతిక్రమించిన వారిపై తగిన చర్యలు తీసుకోవడం కోసం ఈ కమాండ్ కంట్రోల్ రూమ్ పని చేస్తోంది. దీనిలో సుమారు తొమ్మిది విభాగాలున్నాయి. సివిజిల్,కాల్‌సెంటర్, మీడియా మోనిటరింగ్,సోషల్ మీడియా మోనిటరింగ్, కంప్లైట్స్ మోనిటరింగ్,వాహనాల పర్యవేక్షణ (జిపిఎస్‌ట్రాకింగ్) ,తదితర విభాగాలున్నాయి.
ఈ విభాగాలన్నింటికి జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ వారీ నేతృత్వంలో ఆయా జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు. సి.విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులు,ఎన్నికల కమిషన్ సైట్‌లలో నమోదైన ఫిర్యాదులు, వివిధ పత్రికలలో వచ్చిన ప్రతికూల వార్తలను గమనించి సంబంధిత రిటర్నింగ్ అధికారులకు పంపిస్తున్నారు.గ్రీవెన్స్‌కాల్ సెంటర్‌లో(టోల్ ఫ్రీనెం.1950),9491041435,టోల్ ఫ్రీ నెం.1800 2331077కు వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

# మద్యం,నగదు, బహుమతులు పంపిణీ అరికట్టేందుకు చర్యలు

**-జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్**



**భీమవరం,మేజర్‌న్యూస్:**ఓటర్లనుప్రలోభపెట్టేమద్యం,నగదు, బహుమతులు వంటి పంపిణీని కట్టుదిట్టంగా అరికట్టడానికి పకడ్బందీ చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సుమిత్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ ద్వారానగదు,మద్యం,మాదకద్రవ్యాలను కఠినంగా అరికట్టేందుకు నోడల్ అధికారులుచర్యలుతీసుకోవాలని ఆదేశించి నట్లు తెలిపారు. ముఖ్యంగా జిల్లా సరిహద్దులు, చెక్ పోస్ట్‌లవద్ద ముమ్మర తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు.ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ టీముల తనిఖీలు మరింత పెంచడం జరిగింది అన్నారు. రాజకీయ పార్టీలు లేదా అభ్యర్థులుప్రచారానికి ముందస్తు అనుమతులు తప్పనిసరి అన్నారు. మద్యం విక్రయాలలో 30శాతం పెరిగితే సంబంధిత దుకాణాలు గుర్తించివాటిపైప్రత్యేకదృష్టి సారించేలాఆదేశాలు ఇవ్వడం జరిగింది అన్నారు.ఎన్నికల నియమావళి అమలులోకి వచ్చిననాటి నుండిమద్యం దుకాణాలలో విస్తృత తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా తనిఖీలలో పట్టుబడితే ఎన్నికలనిబంధనలకు లోబడికఠినచర్యలు ఉంటాయన్నారు.ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్‌కు అనుబంధంగా పనిచేస్తున్న అధికారులంతా మరింత చురుగ్గా పనిచేయాలని తెలిపారు. రైళ్లు,ఆర్టీసీ బస్సులలో తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. జిల్లాలోని5చెక్ పోస్టులవద్దప్రత్యేకబృందాలతో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు.

# రూ.12.45 కోట్ల విలువైన నగదు,బంగారం,మద్యం సీజ్

- సువిధ ద్వారా 691 అనుమతులు జారీ
- జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలక్టర్ వె.ప్రసన్న వెంకటేష్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం,ఉచిత సామాగ్రి పంపిణి తదితరాలను నిరోధించే నిమిత్తం జిల్లా వ్యాప్తంగా 45 ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్స్,28 స్టాటిక్ సర్వేలెన్స్ టీంలతో పాటు రాష్ట్ర సరిహద్దుల వద్ద 10 యస్.యస్.టి బృందాలతో పటిష్టమైన నిరంతర నిఘా ఏర్పాటు చేయడమైనదని జిల్లా ఎన్నికల అధికారి,జిల్లా కలక్టర్ వె.ప్రసన్నవెంకటేష్‌తెలిపారు. యఫ్.యస్.టి, పోలీస్ ఎన్ఫోర్స్మెంట్ చేబట్టిన సీజర్ మేనేజ్మెంట్ ప్రక్రియ ద్వారా ఎన్నికలు కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకూ జిల్లా వ్యాప్తంగా మొత్తంగా రూ.12.45 కోట్ల విలువైన నగదు,బంగారం, వెండి,మద్యం,ఇతరవస్తువులుసీజ్‌చేశామన్నారు.ఇందులో రూ.151.61 లక్షలు నగదు కాగా,రూ.10.17 కోట్ల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, రూ.71.53లక్షల విలువైన 27,880 లీటర్ల మద్యం స్వాధీన పరచుకున్నారన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రచార అనుమతుల కోసం సువిధ,ఎన్ కోర్ ద్వారా అందిన అభ్యర్థనలలో ఇంతవరకూ 691 అనుమతులు ఇవ్వటం జరిగిందన్నారు.ఎన్నికలప్రచార అనుమతుల కోసం సువిధ ద్వారా 1,015 అభ్యర్థనలు రాగా వాటిలో ఇంత వరకూ 691 అనుమతులు జారీ చేయగా మరో 21 పరిశీలనలో ఉన్నాయన్నారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనకు సంబంధించి ఇప్పటి వరకు 43 మంది సిబ్బందిపై చర్యలు తీసుకున్నామన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున్న ప్రజలు నగదు గాని ఇతర విలువైన వస్తువులు గాను ప్రయాణ సమయంలో తీసుకువెళ్ళే సమయంలో అందుకు సంబంధించి సరియైన ఆధార పత్రాలను తమ వద్ద ఉంచుకోవాలన్నారు.

# అమ్మ దయతో అందరూ బాగుండాలి





## డిప్యూటీ సీఎం 'కొట్టు' ఆకాంక్ష

**పెంటపాడు/తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** అమ్మవార్ల దయతో అందరూ బాగుండాలని, క్రోధినామ సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని డిప్యూటీ సీఎం,కొట్టు సత్యనారాయణ అన్నారు. తెలుగు సంవత్సరాది ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మంగళవారం ఆయన పలు అమ్మవార్లను దర్శనం చేసుకున్నారు. తొలుత తాడేపల్లిగూడెం పుర ప్రజల ఇలవేల్పు, గ్రామ దేవత బలుసులమ్మ అమ్మవారిని అనంతరం ముత్యాలం బపురంలోని ముత్యాలమ్మ అమ్మవారిని పెంటపాడులోని పుంతలో ముసలమ్మ అమ్మవారి దర్శనం చేసుకున్నారు.

ఆయా ఆలయాల్లో అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉగాది పర్వదినంతో తెలుగు సంవత్సరం ప్రారంభమవుతుం దన్నారు. ఈక్రోధి నామ సంవత్సరంలో ప్రతి ఒక్కరు జీవితంలో సుఖసంతోషాలు, ఆనందం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రకృతి కరుణించి పంటలు బాగా పండాలని, ప్రతి రైతు కుటుంబం పాడిపంటలతో,సిరి సంపదలతో తులతూగాలని కోరుకున్నానన్నారు.ప్రతి కుటుంబంలోనూ మేలు జరగాలని, అమ్మవార్ల అనుగ్రహం అందరికీ మెండుగా ఉండాలని ప్రార్థించానన్నారు.ప్రతిఒక్కరుఆయురారోగ్యాలు, సిరిసంపదలు, అష్టైశ్వర్యాలతో తులతూగాలని మంత్రి కొట్టు సత్యనారాయణ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమాలలో గుండుబోగుల నాగు, బొద్దాని విజయలక్ష్మి శ్రీనివాస్, కర్రి భాస్కరరావు, చెన్నా జనార్దన్ రావు, కర్రెడ్డి రామకృష్ణ, కొట్టు అంజిబాబు, మాకా బాలాజీ, వట్టిప్రోలు రాము, గార్లపాటి వీరకుమార్, వెలనాటి సత్తిబాబు, పెదప్రోలు వెంకట భాస్కరాచార్యులు, అప్పన రమేష్, నున్న శ్రీ రంగనాయకులు, గుంటు బోయిన స్వామి, అడ్డాల నరసింహారావు సత్తి నాగేశ్వరరావు, సేనా బత్తుల కుంకులమ్మ, శ్రీనివాసరావు కొవ్వూరి ప్రసాద్ రెడ్డి, ఎంపీటీసీలు రెడ్డి సూరిబాబు, దేవా బత్తుల నాగమణి, పొట్ల ఏడుకొండలు,కర్రి వరహారెడ్డి, సలుమూరి సూర్యప్రకాష్, బూరాడ శ్రీనివాస్, కే శివ కిరణ్, పందూరి సత్తిబాబు, తదితరులు పాల్గొన్నారు.

# అమరావతిలో రాజధాని నిర్మిస్తాం

- జగన్ అవినీతిపై విచారణ జరిపి జైలుకు పంపిస్తాం .. కామినేనికి మరోసారి మంత్రి పదవి
ఏపీ బిజెపి ఎన్నికల ఇంచార్జ్ సిద్ధార్థ్ నాథ్ సింగ్







**కైకలూరు,మేజర్‌న్యూస్ :** కైకలూరు నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి కామినేని శ్రీనివాస్ ఎమ్మెల్యేగా విజయం సాధించి రాబోయే ప్రభుత్వంలో మంత్రిగా చూస్తారని ఏపీబిజెపి ఎన్నికల ఇన్చార్జ్ లాల్ బహదూర్ సిద్ధార్థ్ నాథ్ సింగ్అన్నారు. స్థానిక కైకలూరు సివిఆర్ గార్డెన్స్‌లో ఏపీ బీజేపీ ఎన్నికలు ఇంచార్జ్ సిద్ధార్థ నాథ్ సింగ్ ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిద్ధార్థనాథ్ సింగ్‌మాట్లాడుతూ నా మిత్రుడు కామినేని శ్రీనివాస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాజధాని పోలవరం నిర్మించలేనిఈ జగన్మోహన్ రెడ్డిని వెంటనే బయటికి పంపాలని రాబోయే రోజుల్లో జగన్ చేసిన అవినీతి మీద విచారణ జరిపి జైలుకు పంపడం ఖాయం అని హామీ ఇస్తునం ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం అమరావతిలోరాజధానినిర్మిస్తామనిఅనితెలిపారు.విశాఖస్టీల్ ప్లాంట్‌ని జగన్‌రెడ్డి ప్రభుత్వం ఓటు బ్యాంకు కోసం మాత్రమే వాడుకుంటుంది అని రాబోయే రోజుల్లో మనం అందరం కుటుంబ సభ్యులు లాగా స్నేహితులలాగా కలిసి పనిచేసే జగన్ రెడ్డికి దిమ్మతిరిగేటట్లు చేయాలని చెప్పారు.ఈ సమావేశంలో డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గ ప్రజలందరికీఉగాదిశుభాకాంక్షలు ఈ సమా వేశానికి నా మిత్రుడు సిద్ధార్థ నాథ్ సింగ్ రావడం చాలా సంతోషంగా ఉంది.ఈ దేశాన్ని అభివృద్ధిపథంలోనడిపిస్తున్న ప్రధానమంత్రి మోడీ మూడోసారిప్రధానమంత్రి కావడంఖాయంఅని అదేవిధంగా చంద్రబాబు నాయుడుకి, పవన్ కళ్యాణ్‌కి నాహృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు .
ఈ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఇంకోసారి వస్తే మన బతుకులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోండి రాజధాని లేదు. పోలవరం లేదు పిల్లలకి ఉద్యోగ అవకాశాలు లేవురాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నట్టేసాడు అని అన్నారు.క మన నియోజకవర్గంలో ల్యాండ్ సాండ్ మాఫియా పోలీస్ స్టేషన్లో కొట్టడం బెదిరించడం రౌడీయిజం సెటిల్మెంట్లో కుటుంబ పాలన ఉంది. నియోజవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదు. రాబోయే రోజుల్లో ఎవరు భయపడాల్సిన పనిలేదు నేను ఇక్కడే ఉంటాను మీ అందరికి అందుబాటులో ఉంటాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపిపార్టీ నాయకు లు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ముదునూరి ఇంటింటా ప్రచారం



**మొగల్తూరు,మేజర్‌న్యూస్:** వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు ప్రచారంలో స్పీడ్ పెంచారు. తెల్లవారుజాము నుండే ప్రజలను కలుస్తూ, కష్ట సుఖాలు అడిగి తెలుసుకుంటూ ప్రచారం చేస్తున్నారు. ఈ ఐదేళ్ల కాలంలో వైసిపి ప్రభుత్వం పేదల మధ్య తరగతి ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసినట్లు వివరిస్తున్నారు. ప్రజలందరి ఆశీర్వాదం తీసుకుంటూ,చేసిన అభివృద్ధిని వివరిస్తూ,అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ,కరపత్రాలను పంచుతూ గడప గడపకు పర్యటిస్తున్న ముదునూరి మంగళవారం మొగల్తూరు మండలం కేపీ పాలెం నార్త్ పంచాయతీలో 22వ రోజు ప్రజా ఆశీర్వాద ప్రచారాన్ని ఆయన కొనసాగించారు.ఈసందర్భంగాముదునూరి మాట్లాడుతూ నన్ను ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను.చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి.గత ప్రభుత్వాలకుఈప్రభుత్వానికి వ్యత్యాసం గమనించండి.. అంటూ ప్రజలను అభ్యర్థిస్తున్నారు. ఆయన వెంట పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు.

# శ్రీవారిని దర్శించుకున్న హెూం మంత్రి వనిత





**ద్వారక తిరుమల,మేజర్‌న్యూస్:** చిన్న వెంకన్న ఆలయానికి విచ్చేసిన హెూం శాఖ మంత్రి తానేటి వనిత ఆమెకు ఆలయ అధికారులు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకుగా స్వామి అమ్మవాలను దర్శించు కుని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఆలయ ముఖ మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనాలు పలికి ప్రసాదాలను అందించారు.

అనంతరం గ్రామంలోని భారీగా ర్యాలీ నిర్వహించి గడప గడపకు వెళ్లి వైఎస్ఆర్సిపిప్రభుత్వంలోఅందించిన సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు.ఈ క్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

సూర్య
పశ్చిమ గోదావరి
బుధవారం
10 ఏప్రిల్ 2024
2

## అంగరంగ వైభవంగా ఉగాది పండుగ మహోత్సవం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న దేవాలయంలో శ్రీ క్రోధనామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం ఐదు గంటలకు గ్రామంలోని దేవాలయ ప్రధాన ఆర్చి గేటు వద్ద ఉగాది మండపం వద్దకు స్వామి అమ్మవార్లను ప్రత్యేక వాహనంపై తోడుకొని వచ్చి ఉగాది ఉత్సవాన్ని అంగరంగ వైభవముగా నిర్వహించి పూజలు జరిపారు.అనంతరం శ్రీ క్రోధనామ సంవత్సర పంచాంగ శ్రవణాన్ని ప్రజలకు భక్తులకు వివరించారు.పండితులకు సత్కారాలను చేశారు.గ్రామంలోని పురజనులు భారీగా ఉగాది మండపానికి చేరుకొని స్వామివారి దర్శన భాగ్యాన్ని పొంది అనంతరం తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. స్వామివారు గ్రామ పురవీధులలో పై నించి తొలిమెట్టి ద్వారా ఆలయానికి చేరుకున్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా అధికారులు పర్యవేక్షించారు.

## పట్టణంలో టీ టైమ్ విత్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం తెలుగుదేశం బిజెపి బలపరిచిన జనసేన అభ్యర్థి ప్రజలతో కలిసి టీ తాగుతూ ఓట్లు అభ్యర్థించారు. పంజా సెంటర్ మెయిన్ రోడ్డు నందు గల మున్సిపల్ కాంప్లెక్స్ వద్ద "టీ టైమ్ విత్ నాయకర్"నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఈ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టు ఉంది అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కావాలంటే, ఎండీఏ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పొత్తూరి రామరాజు జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.

## వేద పండితులు,అర్చకులను సత్కరించిన జిల్లా కలెక్టర్



**భీమవరం,మేజర్‌న్యూస్ :** శ్రీ క్రోధి నామ నూతన సంవత్సరం ఉగాది వేడుకలను మంగళవారం జిల్లా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరు క్యాంపు కార్యాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ అధికారులు,వేద పండితులు,అర్చకులు సమక్షంలో జిల్లా కలెక్టర్ ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినం సందర్భంగా జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ అర్చకులను సత్కరించారు. ఇరగవరం గ్రామం శ్రీ పాలేశ్వరస్వామి వారి దేవస్థానంలో పనిచేస్తున్న వేద పండితులు గొల్లపల్లి వెంకట నాగ శ్రీరామ శర్మ అవధాని, ఆకివీడు మండలం ఆకివీడు గ్రామం శ్రీమదన గోపాలస్వామి వారి దేవస్థానంలో పనిచేస్తున్న అర్చకులు శ్రీ సుదర్శనం రాధాకృష్ణమా చార్యులు, పాల కొల్లు మండలం అగ్రరు గ్రామం శంభు లింగేశ్వరస్వామి దేవస్థానంలో పనిచేస్తున్న అర్చకులు మంచిలి విశ్వనాథ శర్మలను శాలువాలతో సత్కరించి, ప్రశంశా పత్రంతో పాటుగా, ఒక్కొక్కరికి రూ.10,116 ల నగదు పురస్కారములనుజిల్లా కలెక్టరు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూఅంకిత భావంతో దేవస్థానాలలో సేవలందిస్తున్న వీరిని ఉగాది పురస్కారాలతో సన్మానించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.శ్రీ క్రోధి నామ నూతన సంవత్సరంలో జిల్లాలో ప్రజలకు అన్ని విధాలా మేలు జరగాలని, అన్ని కుటుంబాలు ఆయురారోగ్య, అష్టైశ్వర్యాలు కలగాలని జిల్లా కలెక్టరు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాదాయ, ధర్మాధాయ శాఖ అధికారి ఇ.వెంకట సుబ్బారావు, జిల్లా సహాయ కమీషనరు మరియు శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానంకార్యనిర్వహణాధికారి బుద్ధ మహాలక్ష్మి నగేష్, వేద పండితులు, అర్చకులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి టిడిపి అభ్యర్థిని బలపరుస్తూ పార్టీ వీడిన వైసిపి నాయకులు



### - బిజెపి ఎన్నికల ఇంఛార్జి సిద్ధార్థ నాథ్ సింగ్ సమక్షంలో చేరికలు

**మండవల్లి,మేజర్ న్యూస్:-** ఉమ్మడి టిడిపి అభ్యర్థి కామినేని శ్రీనివాసుని బలపరుస్తూ, బీజేపీ ఎన్నికల ఇంఛార్జి సిద్ధార్థ నాథ్ సింగ్ సమక్షంలో వైసిపికి సంబందించిన వివిధ గ్రామాలకు చెందిన సుమారు 500 మంది నాయకులు ఉమ్మడి టిడిపి కూటమిలో చేరారు. ఈ సందర్భంగా ఎన్నికల ఇంఛార్జి సిద్దార్థ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని ,రాష్ట్ర అభివృద్ధిని సర్వనాశనం చేసిన జగన్ మోహన్ రెడ్డిని గద్దె దించి అధమ పాతాళానికి అణచలని ఆయన పిలుపునిచ్చారు. జగన్ పాలన వలన రాష్ట్రం 20 సంవత్సరములు వెన్నక్కి వెళ్ళింది అని,ఎక్కడ చూసినా భూదందాలు, ఇసుక మాఫియాతో అవినీతి మయం అయ్యింది అని తెలిపారు. రాజధాని విషయంలో 3 ముక్కలాట ఆడుతున్నారని, పోలవరాన్ని ఎటు ముందుకు తీసుకెళ్లకుండా ఆపేసారని, రాష్ట్రనికి అభివృద్ధి అంటే తెలియకుండా అక్రమ ఆస్తులు కూడపెట్టటంలో ముందు ఉన్నారు అని అన్నారు.కైకలూరు నియోజకవర్గ అభ్యర్ధి అయిన కామినేని శ్రీనివాస్ మంత్రి అవుతారు అని జోస్యం చెప్పారు. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుత కైకలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే డిఎన్ఆర్ దుర్మార్గంగా ప్రవర్తిస్తున్నారని, అడ్డు వచ్చిన నాయకులపై అక్రమంగా కేసులు మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని, విలేకరులు ఏదైనా ప్రశ్నలు అడగగా వారిని కూడా ఇబ్బందులు పెడుతూ వారిపై అన్యాయంగా కేసులు మోపుతూ అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన వాపోయారు.

## లక్ష గాజులు అలంకరణలో కుంకుళ్ళ



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** గ్రామ పొలిమేరల్లో క్షేత్ర దేవతగా విరాజలు తున్న కుంకుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పర్వదినాన్ని పురస్కరిం చుకుని.ఆలయాన్ని అమ్మవార్లను వివిధ రకాల గాజులతో అలంకరణలు చేశారు. ముందుగా ఉదయం అమ్మవార్లకు ఆలయ పూజారి భైరవ స్వామి విశేష పూజలను నిర్వహించి అఖండ నక్షత్ర హారతులను ఇచ్చి దర్శన భాగ్యాన్ని కల్పించారు. గాజుల అలంకరణలో కుంకుళ్ళ అమ్మవార్లను దర్శించుకున భక్తులకు అష్టైశ్వర్యాలు సకల సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు కలుగుతాయని ఆయన వివరించారు. ఉదయం నుండి మహిళా భక్తులు దూరప్రాంతల నుండి చిన్న వెంకన్న దర్శనం అనంతరం వచ్చిన భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## వాహనాల తనిఖీలో రూ.2.85 లక్షలు సీజ్



**పెదవేగి, మేజర్‌న్యూస్ :**సరైన ఆధారాలు లేకుండా పరిమితికి మించి తరలిస్తున్న నగదును సీజ్ చేశామని పెదవేగి తహసీల్దారు సూర్యప్రభ తెలిపారు. తహసీల్దారు తెలిపిన వివరాల ప్రకారం ఫ్లయింగ్ స్క్వాడ్-3 అధికారి బి. నరసయ్య, పెదవేగి ఎస్ఐఐ రాజేంద్రప్రసాద్లు సిబ్బందితో కలిసి పెదవేగి మండలం విజయరాయి సమీపంలో బలివే అడ్డరోడ్డు దగ్గర మంగళవారం ఉదయం వాహనాల తనిఖీ విధులు నిర్వహిస్తున్నారు. అదే సమయంలో అనపర్తినుంచి ధర్మాజీగూడెం మీదుగా ఏలూరువైపు ద్విచక్రవాహనంపై వస్తున్న చందురెడ్డి, శం కర్రావు అనే ఇద్దరి వ్యక్తులదగ్గర ఎటువంటి ఆధారిత పత్రాలు లేని రూ.1.35,400ల ను నగదును గుర్తించి, సీజ్ చేశామన్నారు. అలాగే లింగపాలెం మండలానికి చెందిన ఫాస్టర్ ఏలియ్య అనేవ్యక్తి కారులో తరలిస్తున్న రూ.1.50లక్షలను గుర్తించి, సీజ్ చేశామని తహసీల్దారు తెలిపారు. ఫాస్టర్ ఏలియ్య తాను అరాధికుల దగ్గనుంచి తీసుకున్న సొమ్ముగా చెప్తున్నారని, అయినప్పటికీ ఎటువంటి ఆధారాలు లేకపోవడంతో, ఆ సొమ్మును సీజ్ చేశామని చెప్పారు. చందురెడ్డి, శంకర్రావులుకూడా ఫైనాన్స్ సంస్థకు చెందిన నగదుగా పేర్కొన్నారన్నారు. సీజ్ చేసిన సొమ్మును ఏలూరు జిల్లా ట్రెజరీలో జమచేశామని, సంబంధీకులు సరైన ఆధారాలు చూపిస్తే ఆ నగదును తిరిగి ఇచ్చేస్తామని ఆమె వివరించారు.

## శివుడు కళా సేవా స్రవంతి కృషి అభినందనీయం



**పెనుమంట్ర,మేజర్ న్యూస్:**సంస్కృతి ,సాంప్రదాయాల పరిరక్షణకు శివుడు కళా సేవా స్రవంతి చేస్తున్న కృషి అభినందనీయమని పెనుగొండ ఎస్వికేపి డిగ్రీ కళాశాల విశ్రాంత తెలుగు ఆచార్యులు డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహన్ రావు అన్నారు.శివుడు కళా సేవా స్రవంతి ఆధ్వర్యంలో క్రోధి ఉగాది వేడుక మార్టేరు రోటరీ హాల్ నందు మంగళవారం ఘనంగా నిర్వహించారు.బ్రహ్మశ్రీ జోశ్యుల వెంకట్రామ్ ఉగాది విశేషాలను వివరించారు. పంచాంగంలో వివిధ విషయాలను, రాశి ఫలితాలను వివరించి ,వేద ఆశీర్వచనం చేశారు. డాక్టర్ రంకిరెడ్డి రామ్మోహన్ రావు ముఖ్యఅతిథిగా విచ్చేసి తెలుగు భాష విశిష్టతను, తెలుగువారి సాంప్రదాయాలను గుర్తు చేశారు. తెలుగు భాష ఉన్నతిని ఎంతగానో శ్లాఘించారు. ఈ సమావేశంలో చిర్ల సూర్యనారాయణ రెడ్డి, సిహెచ్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ఎల్ వి ఎస్ మూర్తి , సుబేదార్ తోలేటి సుధీర్ కుమార్ కవితలు వినిపించారు. రంకిరెడ్డి రామ్మోహన్ రావుని ప్రహరాజు గౌరీ శంకర్ శాలువాతో సత్కరించారు. పంచాంగ శ్రవణం చేసిన వెంకట్రామ్ ను సుబేదార్ తోలేటి సుధీర్ కుమార్ (రిటైర్డ్ ) శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో దుర్గా శివరామిరెడ్డి (బాబి) ,వెంకట్రామయ్య ,శివ నాగేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## 'ఫెడరేషన్' నేతలకు ఆత్మీయ సత్కారం



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** తెలుగు వారి పండుగ ఉగాది అని దీన్ని హిందు పండుగ గా భావించ కూడదని ప్రముఖ విద్యా వేత్త ,స్థానిక ప్రియదర్శిని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ డా.అలుగు ఆనంద శేఖర్ అన్నారు. మంగళవారం ఉగాది పండుగ సందర్భంగా ఏపీడబ్ల్యూ జెఎఫ్‌లో జిల్లా పదవులు పొందిన పాత్రికేయులకు అభినందన కార్యక్రమం మీడియా హౌస్ అధ్యక్షుడు గొల్లమందల శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించారు. ఏపీడబ్ల్యూ జెఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.ఎస్ శంకరరావు మాట్లాడుతూ యూనియన్ పురోభివృద్ధికి కృషి చేసే వారిని గుర్తించి వారికి పదవులు ఇవ్వడం ద్వారా మరింతగా వారి సేవలను వినియోగించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా ఉపాధ్యక్షుడు ఎన్నికైన కొత్తూరి రవి కిరణ్,సహాయ కార్యదర్శి కలపాల శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు కడిమి రాజేష్,డి.లోకేష్ లను,ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ అందుకున్న సీనియర్ జర్నలిస్ట్ కడలి గాంధీని యూనియన్ నాయకులు,ప్రముఖులు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వారధి ట్రస్ట్ అధినేత,మున్సిపల్ కౌన్సిలర్ వలవల తాతాజీ అందిస్తున్న సామాజిక సేవలను గుర్తించి ఆయన్ను ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ తరఫున దుస్సాలువతో సత్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర గౌడ సంఘ అధ్యక్షుడు డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు పాల్గొని సన్మాగ్రహితలను అభినందించారు.

## అమరావతిలో రాజధాని నిర్మిస్తాం

### ఏపీ బిజెపి ఎన్నికల ఇంచార్జ్ సిద్ధార్థ్ నాథ్ సింగ్



**కైకలూరు, మేజర్‌న్యూస్ :**కామినేని శ్రీనివాస్ ఎమ్మెల్యేగా విజయం సాధించి రాబోయే ప్రభుత్వంలో మంత్రిగా చూస్తారని ఏపీ బిజెపి ఎన్నికల ఇన్చార్జ్ లాల్ బహదూర్ సిద్ధార్థ్ నాథ్ సింగ్ అన్నారు. స్థానిక కైకలూరు సిఎన్ఆర్ గార్డెన్స్‌లో ఏపీ బీజేపీ ఎన్నికలు ఇంచార్జ్ సిద్ధార్థ నాథ్ సింగ్ ఎన్డీఏ కూటమి ఆత్మీయ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిద్ధార్థ నాథ్ సింగ్ మాట్లాడుతూ ఈ రోజు నా మిత్రుడు కామినేని శ్రీనివాస్ ఎన్నికల కార్యాలయం ప్రారంభోత్సవం చాలా సంతోషంగా ఉందని అన్నారు. రాజధాని పోలవరం నిర్మించలేని ఈ జగన్మోహన్ రెడ్డిని వెంటనే బయటికి పంపాలని రాబోయే రోజుల్లో జగన్ చేసిన అవినీతి మీద విచారణ జరిపి జైలుకు పంపడం ఖాయం అని హామీ ఇస్తుంనం ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత పోలవరం అమరావతిలో రాజధాని నిర్మిస్తామని అని తెలిపారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌ని జగన్ రెడ్డి ప్రభుత్వం ఓటు బ్యాంకు కోసం మాత్రమే వాడుకుంటుంది అని రాబోయే రోజుల్లో మనం అందరం కుటుంబ సభ్యులు లాగా స్నేహితుల లాగా కలిసి పనిచేసే జగన్ రెడ్డికి దిమ్మతిరిగేటట్లు చేయాలని చెప్పారు.ఈ సమావేశంలో డాక్టర్ కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కైకలూరు నియోజకవర్గ ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు ఈ సమావేశానికి నా మిత్రుడు సిద్ధార్థ నాథ్ సింగ్ రావడం చాలా సంతోషంగా ఉంది. ఈ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ప్రధానమంత్రి మోడీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయం అని అదేవిధంగా చంద్రబాబు నాయుడు కి, పవన్ కళ్యాణ్ కి నా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈరాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ ఇంకోసారి వస్తే మన బతుకులు ఎలా ఉంటాయో అర్థం చేసుకోండి రాజధాని లేదు. పోలవరం లేదు పిల్లలకి ఉద్యోగ అవకాశాలు లేవు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నట్టేసాడు అని అన్నారు. ఇక మన నియోజకవర్గంలో ల్యాండ్ సాండ్ మాఫియా పోలీస్ స్టేషన్లో కొట్టడం బెదిరించడం రౌడీయిజం సెటిల్మెంట్లో కుటుంబ పాలన ఉంది. నియోజవర్గాన్ని ఏమాత్రం అభివృద్ధి చేయలేదు. రాబోయే రోజుల్లో ఎవరు భయపడాల్సిన పనిలేదు నేను ఇక్కడే ఉంటాను మీ అందరికి అందుబాటులో ఉంటాను అని అన్నారు.ఈకార్యక్రమంలో తెలుగుదేశం జనసేన బిజెపిపార్టీనాయకులు కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## గుంటూరు ఆసుపత్రిలో రోగులతో గడిపిన ఎమ్మెల్యే శ్రీరంగనాథరాజు



**గుంటూరు/పోడూరు,మేజర్‌న్యూస్ :** తెలుగు వారి ఉగాది పండుగను మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు రోగుల సేవలో గడిపారు. క్రోది నామ తెలుగు సంవత్సరాది సందర్భంగా గుంటూరులోని జీజీహెచ్ ఆసుపత్రిలో సొంత ఖర్చులతో నిర్వహిస్తున్న భోజన శాలలో రోగులకు ,వారి సహాయకులకు మంగళవారం స్వహస్తాలతో భోజనాలు అందించి సేవా తత్పరతను చాటుకొన్నారు. గృహనిర్మాణ శాఖా మంత్రిగా బాధ్యతలు నిర్వహిస్తున్న సమయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా ఇన్‌చార్జి మంత్రిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీరంగనాథరాజు నియమించడంతో అప్పట్లో గుంటూరు జీజీహెచ్ ఆసుపత్రిని సందర్శించి రోగుల సహాయకులు భోజనాలకు పడుతున్న ఇబ్బందులను గుర్తించారు. అన్నదాతగా పేర్గాంచిన శ్రీరంగనాథరాజు సత్వరం స్పందించి రూ.కోట్లాది రూపాయిల స్వంత నిధులతో ఆసుపత్రి ఆవరణలోనే ఉన్న ఎన్జీవో హెూంను భోజనశాలగా తీర్చిదిద్దారు. అప్పటి నుంచి నిత్యం ఉదయం,సాయంత్రం రెండుపూట్ల సుమారు 1500 మందికి భోజన శాలలో ఉచితంగా భోజనాలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో పాటు ఆచంట పరిసర ప్రాంతాల నుంచి వైద్యం నిమిత్తం గుంటూరు వెళ్లే రోగుల కోసం ప్రత్యేక సిబ్బందిని నియమించి సేవలు సత్వరం పొందే విధంగా ఏర్పాట్లు సైతం చేసారు. రోగులు, వారి సహాయకులు ఉండేవిధంగా ఏర్పాట్లు చేసారు.

## చలివేంద్రములో 31వ రోజు మజ్జిగని పంపిణీ



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక ఎన్ఆర్ పేటలోని ఓవర్ బ్రిడ్జి పక్కన న్యాయవాది, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బివి కృష్ణారెడ్డి సౌజన్యంతో ఏలూరు హేలాపురి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గతనెలలో ఏర్పాటు చేసిన చలివేంద్రములో 31వ రోజు మజ్జిగని పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ గత వారంరోజుల నుంచి ఎండలు విపరీతంగా పెరుగుతున్నాయని, ప్రజల అప్రమత్తంగా ఉండాలని, ఇండ్ల నుంచి బయట వచ్చేటప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, తరచుగా మంచినీళ ,మజ్జిగ,కొబ్బరినీళ్లు వంటి ద్రవపదార్థాలను తీసుకోవాలని సూచించారు. మంగళవారం తన మనవడు గుర్రాల అఖిల్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చలివేంద్రంలో మజ్జిగను ఏర్పాటు చేసి రోడ్డుపై వెళ్లే పాదచారులకు,వాహనదారులకు మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బొమ్మారెడ్డి పద్మజావాణి,జూనియర్ న్యాయవాదులు వెంకటేశ్వరరావు,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## ముదునూరుకి మద్దతుగా వైసీపీ నేతలు ప్రచారం



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** వైసీపీ అసెంబ్లీ అభ్యర్థి ముదునూరి ప్రసాదరాజు కు మద్దతుగా పట్టణంలోని 46వ బూత్‌లో ఆ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు కావలినాని మాట్లాడుతూ ఈఐదేళ్ల కాలంలో ప్రసాదరాజు నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి చెందిందని, ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యల పరిష్కారం అయ్యాయన్నారు. మరిన్ని దీర్ఘకాలిక ప్రాజెక్టులు ప్రారంభమయ్యే అని మళ్లీ ముదునూరు ని గెలిపిస్తే ఆ పనులు పూర్తవుతాయన్నారు. నియోజకవర్గ ఏర్పడ్డ తర్వాత ఇంత పెద్ద మొత్తంలో అభివృద్ధి మునుపెన్నాడుజరగలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నరసాపురం నియోజకవర్గంకు అధిక ప్రాధాన్యతనికి పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంబర్ మన్నారు స్వామి ఆలయంలో పంచాంగ శ్రవణం



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని శ్రీ ఆదికేశవ ఎంబెరుమానార్ స్వామి వారి దేవస్థానము లో క్రోధి నామ సంవత్సర ఉగాది పంచాంగ శ్రవణం నిర్వహించారు. మంగళ వారం జరిగిన ఈ కార్యక్రమం ఉగాది సందర్భంగా నిర్వహించారు. ఉ.వే. శ్రీమాన్ కిడాంబి వేంకటాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ కార్యనిర్వహణాధికారి చాగంటి సురేష్ నాయుడు వంశపారంపర్య ధర్మకర్త పుప్పాలఆదినారాయణ పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరిగింది.భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## కొప్పర్రులో 11 మంది గ్రామ వాలంటీర్లు తొలగింపు

**నరసాపురం రూరల్, మేజర్‌న్యూస్ :** మండలం లోని కొప్పరు గ్రామపంచాయతీకి చెందిన 11 మంది వాలంటీర్ల ను విధుల నుండి తొలగించినట్లు ఎంపీడీవో తెలిపారు.వేగి అనిల్ కుమార్ సి 4, గోరింకల రేవంత్ సి 22, దేవి రెడ్డి సూర్య మణికంఠ సి 3, పాకా ఎస్తేరు రాణి సి 19,చిన్నమిలి వెంకట చంద్రకాంతమ్మ సి 6, పాలపర్తి సంధ్యసి 23, బద్ధ శిరీష సి 24, చేరుగొండి రవీనా సి 18, ఉన్నమట్ల శైలు సి 13, బద్దా కృపా జ్యోతిసి 7, కోమటి నాగ దుర్గ సి 21 లు ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించి రాజకీయ పార్టీ కార్యకలాపాలలో పాల్గొన్నట్లు గ్రామ స్థాయి ఎంసీసీ కమిటీ నివేదిక అందించినట్లు ఆయన తెలిపారు. ఆ నివేదిక ఆధారంగా విచారణ నిర్వహించి వాలంటీర్లు ఎంసీసీ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు నిర్ధారించుకొని విధుల నుండి తొలగించినట్లు ఎంపీడీవో తెలిపారు.

## ఏఎస్ఆర్ స్టేడియంలో ఘనంగా ఉగాది వేడుకలు



**ఏలూరు,మేజర్‌న్యూస్:** స్థానిక అల్లూరి సీతా రామరాజు స్టేడియం మార్నింగ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యం లో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ వేడుకలు అంగరంగ వైభవం గా జరిగాయి. శ్రీసిద్ధాంతి సత్య నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. రాశుల గురించి వాటి ప్రాముఖ్యత గురించి వివరిం చారు. ముందుగా వాకర్స్ అధ్యక్షులు ఎస్.ఎంఅక్బర్ అందరికీ క్రోధి నామ సంవత్సర ఉగాదిశుభాకాంక్షలు తెలిపారు.

ఈకార్యక్రమంలో సెక్రెటరీ నాగ విఘ్నేశ్వర రావు,ట్రెజరర్ విశ్వనాథ్ మాధవరావు, కర్రీ అరుణ,సెక్రెటరీ మేరీ మాణిక్యం ,ట్రెజరర్ రామ్ సత్యవతి, సిద్ధాంతి సత్యనారాయణని, స్టార్ డోనర్ జల్లా వీరభద్రరావుని, ప్రధాన సలహాదారుడు సత్తర్‌ని దుస్సాల్వాతో పూలదండలతో సన్మానించారు.

# కవిశ్రేష్ఠ డా. బాలచందర్‌కు ఉగాది పురస్కారం

**పెనుగొండ, మేజర్‌న్యూస్:** అంతర్జాతీయ ఖ్యాతి గాంచిన ప్రముఖ సాహితీ సంస్థ తెలుగు వెలుగు జాతీయ సాహిత్య వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ ఉగాది కవిసమ్మేళనంలో పెనుగొండకు చెందిన ప్రముఖ కవి రచయిత గాయకుడు పెనుగొండ యస్‌వికెపి, పి.వి.జూనియర్ కళాశాల తెలుగు విభాగాధిపతి పాల్గొని కవితాలాపన చేశారు.సంస్థ అధ్యక్ష కార్యదర్శులు పక్కి రవిశేఖర సత్యనారాయణమూర్తి, మోటూరి నారాయణరావు, న్యాయ నిర్ణేత గౌరవరాజు సతీష్ కుమార్ ఉత్తమ కవితను అందించినందుకు బాలచందర్‌ను అభినందిస్తూ ప్రశంసా పత్రం, ఉగాది పురస్కారం అందజేసినట్లు ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల పాలకవర్గం ప్రిన్సిపాల్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు బాలచందర్ కు అభినందనలు తెలియజేశారు.



# నేడు ఏలూరు సౌత్ సెక్షన్‌లో విద్యుత్ కట్

**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు సౌత్ సెక్షన్ 33/11 కెవి వెంకన్న ట్యాంక్ (జిఐఎస్)–స్టేషన్ పరిధిలో వున్న 33కెవి వంగాయగూడెం – వెంకన్న ట్యాంక్ (జిఐఎస్) ఫీడర్,పవర్ పేట సెక్షన్ 33/11కెవి ఏలూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కెవి వెంకన్న ట్యాంక్,11 కెవి పోణంగి ఫీడర్ కు ట్రీ కట్టింగ్,లైన్లకు మరమ్మతు చేయుటకు బుధవారం ఉదయం 6 గంటల నుండి ఉదయం 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయబడును. కావున వెంకన్న ట్యాంక్ (జిఐఎస్) సబ్ స్టేషన్,ఏలూరు సబ్ స్టేషన్ పరిధిలో గల పడమర వీది, దొంగలమండపం ,బ్రహ్మం గుడి ,చిరంజీవి బస్టాండ్ ,ఆముదాల అప్పల స్వామి కాలనీ ,జ్వాల పరమేశ్వర కాలనీ ,దక్షిణపు వీది,వెంకన్న చెరువు ఏరియా,తూర్పు వీది,కొత్త గూడెం సెంటర్ ,ఫిలహౌసే పేట,వీవర్స్ కాలనీ, చాటపర్రురోడ్ ,పరిసర ప్రాంతాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆపరేషన్,ఏలూరు జె.పి.బి.నటరాజన్ తెలిపారు.

# రాట్నాలమ్మ దేవస్థానంలో ఉగాది వేడుకలు

**పెదవేగి,మేజర్‌న్యూస్:** పెదవేగి మండలం రాట్నాల గుంటలో వేంచేసిన కొలిచిన వారికి కొంగుబంగారమై కోరిన కోరికలు తీర్చే రాట్నాలమ్మ దేవాలయం లో మంగళ వారం శ్రీ క్రోదినామ సంవత్సర ఉగాది వేడుకలు ఆలయంలో ఘనం గా జరిగాయి.ఈ వేడుకలకు ఏపి ఆయిల్ పెడ్ రైతు కమిటీ మాజీ చైర్మన్ కొటారు రామచంద్రరావు, దెందులూరు ఎంఎల్ఏ కొటారు అబ్బయ్య చౌదరి,ఆలయ కమిటీ చైర్మన్ చల్లగొళ్ల వెంకటేశ్వరరావు ,గరికి ముక్కుసర్వేశ్వరరావు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు పావులూరి వీర వెంకట రామ సత్యనారాయణ శర్మ శ్రీ క్రోది నామ సంవత్సర పంచాంగ శ్రవణం చదివి వినిపించారు.ఈ ఏడాది చివరి వరకు క్రోధం అనే భయంకరమైన భావాన్నిమానవులుకలిగి ఉంటాయన్నారు.ప్రతి ఒక్కరూ విభేదాలకు తావు లేకుండా సోదర భావం తో కలిసి మెలిసి ఉండాలని ఆలయ ప్రధాన అర్చకులు సత్యనారాయణ శర్మ అన్నారు.క్రోదినామ సంవత్సరంలో వర్ష పాతం తక్కువగాఉందని తెలిపారు.ఈ ఏడాది పంటలు ఆశాజనకంగా ఉండవని చెప్పారు. మనుషుల్లో ప్రేమానురాగాలు తగ్గి విరోదాలు తలెత్తే ప్రమాదం పొంచి ఉందని చెప్పారు.ఈ ఏడాదంతా మానవ మనుగడ అభద్రత కలిగి ఉంటుందని అన్నారు.ప్రతి సమస్యను ప్రతి పనిని నిశితంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సత్యనారాయణ శర్మసూచించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించు కుని కొటారు రామచంద్ర రావు దంపతులు



రాట్నాలమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉగాదిని పురస్కరించుకుని భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు.తొలత ఎమ్మెల్యే కొట్టారు అబ్బయ్య చౌదరి అమ్మవారి రాటను ప్రతిష్టించి తిరునాళ్ల పనులకు శ్రీకారం చుట్టారు.ఆలయ సిబ్బంది భక్తులకు షడ్రుచులు తో కూడిన ఉగాది పచ్చడి చక్కెరపొంగలి పులిహోర లాంటి అన్నప్రసాదాలు అందించారు.

# పెదవేగి మండలంలో వైసీపీ నుంచి టీడీపీలోకి చేరికలు





**పెదవేగి,మేజర్‌న్యూస్:** వైసీపీ అరాచక పాలన అంతానికి సమయం ఆసన్నమైందని దెందులూరు మాజీఎమ్మెల్యే చిం తమనేని ప్రభాకర్ అన్నారు.పెదవేగి మండలం జానంపేట, న్యాయంపల్లి గ్రామాలనుంచి వైసీపీకి చెందిన వ్యక్తులు భారీసం ఖ్యలో ఆ పార్టీని వీడి చింతమనేని సమక్షంలో టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వారికి కండువా కప్పి, పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రభాకర్ మాట్లాడుతూ ఉగాదితో రాష్ట్ర ప్రజలు సరికొత్త రుచులను చడబోతున్నారన్నారు. ఒకటి షడ్రుచుల సమ్మేళనం కాగా, రెండోది ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పాటని ఆయన పేర్కొన్నారు. మరో నెలరోజులు రాక్షస పాలనలో మగ్గాల్సి ఉందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ విజయానికి ప్రతిఒక్కరూ వంతు కృషి సహకారాన్ని అందించాలని సూచించారు. జానంపేట పంచాయతీ వైసీపీకి చెందిన వార్డు సభ్యురాలు యర్రా లింగమ్మ తన భర్త, ఎంఆర్పీఎస్ నాయకుడు యర్రా నాగమల్లేశ్వరరావుతో కలిసి మాట్లాడుతూ వైసీపీకోసం ఎన్నో సేవలు చేశామన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి విజయంకోసం కృషి చేస్తే, ఆపై తనను పట్టించుకోవడం మానేశారన్నారు. కనీసం కృతజ్ఞత అనేది లేకుండా తన స్వార్థానికి ఉపయోగించుకుని, ఆపై పదిలేశారని నాగమల్లేశ్వరావు ఆవేదనగా చెప్పారు. వైసీపీది స్వార్థపూరిత రాజకీయమని, అవసరానికి ఉపయోగించుకోవడం తప్ప, కష్టాల్లో ఉన్న కార్యకర్తలు, నాయకులను పట్టించుకునే విధానం లేదని ఆయన విమర్శించారు. మాదిగల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యపడుతుందని, వర్గీకరణ అంశం చంద్రబాబునాయుడు తీసుకొచ్చారన్నారు. వచ్చే ఎన్నికల్లో టీడీపీ కూటమి గెలుపునకు తనవంతు సహకారాన్ని అందిస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, చల్లా ఏడుకొండలు, జయబాబు, వాపులూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కార్మికులకు తీవ్ర అన్యాయం చేసిన జూట్ మిల్ యాజమాన్యం


**ఏలూరు,మేజర్ న్యూస్:** ఏలూరు నగరానికి అతి సమీపంలో ఉన్న కొత్తూరు జూట్ మిల్లు మూసి వేయడం కార్మికులకు తీవ్ర అన్యాయం చేయడమేనని ఏఐటీయూసీ ఏలూరు జిల్లా సమితి అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసడాంగేజిల్లాఉపాధ్యక్షులుబండివెంకటేశ్వరరావు యాజమాన్య చర్యను తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే ఏలూరు జూట్ మిల్లును మూసివేసి సుమారు మూడు వేల మంది ఉద్యోగ కార్మికులను వీధి పాలు చేశారనివారుపేర్కొన్నారుసుమారు 2000 మంది కార్మికులకు 300 మంది ఉద్యోగ సిబ్బందికి ఉపాధి కల్పిస్తున్న కొత్తూరు జూట్ మిల్లును అర్ధాంతరంగా మూసివేయడం చాలా ఘోరమైన చర్యగా వారు పేర్కొన్నారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులు తక్షణమే జోక్యం కల్పించుకొని కార్మికులకు ఉద్యోగ సిబ్బందికి ఉపాధి కల్పించే విధంగా మిల్లును తెరిపించాలని రెడ్డి శ్రీనివాస డాంగే బండి వెంకటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కొత్తూరు జూట్ మిల్లు తెరిపించడానికి మిల్లులోని కార్మికసంఘాలు ఏకార్యక్రమం చేపట్టినా దానికి ఏఐటియుసి సంపూర్ణ మద్దతు ఉంటాదని తెలిపారు.

# పేదలకు దుస్తులు పంపిణీ




**చింతలపూడి,మేజర్‌న్యూస్ :** పవిత్ర రమజాన్ పండుగను పేద ముస్లింలు సంతోషంగా జరుపుకోవాలి అన్న తలంపుతో ఫిత్ర దానం ద్వారా 200 మంది పేద మహిళలకు,పురుషులకు 80 వేల రూపాయలు విలువ గల వస్త్రాలు జమాత్ ఇస్లామి హింద్ అధ్వర్యంలో మంగళవారం పంపిణీ చేసినట్లు పట్టణ అధ్యక్షుడు ఎస్ కె హుస్సేన్ తెలిపారు. జామియా మసీదు కమిటీ,జమాత్ ఇస్లమీ హింద్ అధ్వర్యంలో ముస్లింల నుండి వసూలు చేసిన ఫిత్ర దాన సొమ్ముతో పేద ముస్లిం మహిళలు,పురుషులకు,యువతులు వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మసీదు కమిటీ ప్రెసిడెంట్ సయ్యద్ రహీమ్, జమాత్ ఇస్లామి హింద్ అధ్యక్షుడు హుస్సేన్ మాట్లాడుతూ 50 ఏళ్ల నుండి జమాత్ ఇస్లామి హింద్ ,జామియా మసీదు కమిటీల అధ్వర్యంలో ఫిత్రా దానం ద్వారా పేద లకు దుస్తుల పంపిణీ చేస్తున్నట్లు వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ కార్యదర్శి ఎండీ జిలానీ,ముస్లిం పెద్దలు ఎంఎ రజాక్, ఖిజర్ పాషా,ఇషాక్,గఫార్,ఫారూఖ్ , సుభాని,జవహర్ ,యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన బడేటి చంటి



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక తంగేళ్లమూడి పెనియల్ చర్చ్ ఎదురుగా మాజీడిప్యూటీ మేయర్ నెరుసు గంగరాజు ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఏలూరు నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య(చంటి) ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉంగుటూరు తనిఖీల్లో రూ.71,500నగదు స్వాధీనం

### ఉంగుటూరు ఆర్వో ఎన్ఎస్‌కె ఖాజవలి

**ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** ఉంగుటూరులోమంగళవారం నిర్వహించిన తనిఖీల్లో భాగంగా ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ జరిపిన తనిఖీల్లో రూ.71,500/– రూపాయల నగదు సిజ్ చేసినట్లు ఉంగుటూరు నియోజక వర్గ ఎన్నికల అధికారి,ఏలూరు ఆర్డీవో ఎన్ ఎస్ కె.ఖాజావలి వెల్లడించారు.స్వాధీన పరచుకున్న నగదును స్ట్రాంగ్ రూమ్‌లో అప్పగించడమైనదన్నారు.

నగదు తీసుకు వెళ్ళే సమయంలో సంబంధిత పత్రాలు తమతో ఉంచుకోవాలని సూచించారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు రూ.50 వేల కంటే ఎక్కువ తరలిస్తే స్వాధీనం చేసుకోవడం జరుగతుందని హెచ్చరించారు.

# పోలవరం నియోజకవర్గం అభివృద్ధికి కృషి : చిర్రి బాలరాజు

**కొయ్యలగూడెం,మేజర్‌న్యూస్:** కొయ్యలగూడెం మండలంలో ఇచ్చంపాలెం, గంగన్నగూడెం, గొల్లగూడెం,ఎర్రంపేట,ఆరిపేటదిబ్బలు, కుంతలగూడెం గ్రామాల్లో జనసేన,తెలుగుదేశం,బిజెపి బలపరిచిన ఎమ్మెల్యే అభ్యర్థి చిర్రి బాలరాజు ర్యాలీగా పర్యటించారు. ఈ కార్యక్రమంలో జనసేన,టిడిపి,బిజెపి నాయకులు పాల్గొని,ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అభ్యర్థి చిర్రి బాలరాజు ప్రజలకు మేనిఫెస్టోను వివరిస్తూ,ప్రజలకు కావలసిన ఇల్లు, వాటర్ ట్యాంకులు సిసి రోడ్లు, డ్రైనేజీలు,గ్రామానికి ప్రధాన రహదారులు అన్ని రకమైన వసతి సౌకర్యాలను ఏర్పరుస్తానని హామీ ఇస్తూ ముందుకు సాగారు. రాష్ట్రంలోనే పోలవరం నియోజకవర్గం వెనుకబడి ఉంది. వెనుకబడి ఉన్న మన నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో మొదటి స్థానంలో ఉండేలా అభివృద్ధి చేసి చూపిస్తానని మీ అందరికి మాట ఇస్తున్నా అనిఆయన అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో కొయ్యలగూడెం మండల అధ్యక్షులు తోట రవి,ఉపాధ్యక్షులు కసుకుర్తి



ఉమా,మండల సీనియర్ నాయకులు దుగ్గిన శ్రీను,సంకు మధు,మండల ప్రధాన కార్యదర్శులు ఏపూరి సతీష్,ప్రగడ రమేష్,గేలం భాస్కర్,నిమ్మగడ్డ రాంబాబు,మారిన శ్రీను, కొనిరెడ్డి పూర్ణయ్య,కొయ్యల బాలకృష్ణ,బల్లె మురళి, పుష్పలత,శేనం సోమలమ్మ,మండల,గ్రామ స్థాయి,కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గంజాయి కేంద్రాలుగా దళిత వాడలు

### సమతా సైనిక దళ్ రాష్ట్ర అధ్యక్షుడు పాలేటి మహేశ్వరరావు

**కైకలూరు,మేజర్‌న్యూస్ :** స్థానిక కైకలూరులో షణ్ముఖ ఫంక్షన్ హాల్ నందు సమత సైనిక్ దళ్ రాష్ట్ర అధ్యక్షులు పాలేటి మహేశ్వరరావు (హైకోర్టు అడ్వకేట్) మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆసమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ 2019 ఎలక్షన్ ముందు జగన్ అనే నేను ఉన్నాను–నేను విన్నాను.రాజశేఖర్ బిడ్డ జగన్ మాట ఇచ్చాడు అంటే మాటతప్పను మడమ తిప్పను. ఇలాంటి గొప్పగొప్ప మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్ తనకు ఓటేసిన ప్రజల నమ్మకాన్ని ఓమ్ము చేసి సంక్షేమం – అభివృద్ధి రెండు కళ్ళు అంటూ సీఎం కుర్చి ఎక్కిన జగన్ ఈరాష్ట్రాన్ని అంధకారం కంపటిలోకి తోసేశారు. విలువలు.విశ్వానీయతతో కూడిన రాజకీయాలు చేస్తానని చెప్పి విధ్వంస పూరిత. కక్షపూరిత రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్‌గానిలిచాడు. జగన్మోహన్ రెడ్డి గెలుపులో అత్యంత కీలక పాత్ర పోషించిన ఎస్సీలకు చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయనంత నష్టాన్ని. ద్రోహాన్ని జగన్ రెడ్డి చేశారన్నారు. దళిత వాడల్లో విద్య కేంద్రాలుగా విరాజిల్లాలి అని బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కన్న కలలకు తూట్లు పొడుస్తూ దళిత వాడలను గంజాయి కేంద్రాలుగా మార్చిన దళిత ద్రోహిజగన్ అని విమర్శించారు. అంబేద్కర్ విదేశీ విద్య, అంబేద్కర్ స్టడీ సర్కిల్, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు ఇలా 27పథకాలను నిర్వీర్యం చేశారని ఆరోపించారు.

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి సురేంద్రబాబు మాట్లాడుతూ కైకలూరు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు అక్రమాలకు అవినీతికి పాల్పడ్డాడని దళితుడిని అంటరాని వాడిగాచూస్తున్నారని రాబోయేరోజుల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాలు తిరిగి ప్రజలకు అర్థమయ్యేలాగా తెలియపరు స్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమత సైనిక్ దళ్ కార్యదర్శి ఎర్రం సుధీర్ కుమార్,పాలేటి శ్రావణకుమార్, గద్దె శ్రీకాంత్, నువ్వుల రాజేష్, పాల్గొన్నారు.

# వృద్ధులకు, వితంతువులకు నూతన వస్త్రాలు బహుకరణ

### తల్లి తండ్రుల జ్ఞాపకర్థం ఏపీ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు

**పెంటపాడు, మేజర్‌న్యూస్:** పెంటపాడు గ్రామంలో ఏపీ రైతు సంఘం నాయకులు బండారు శ్రీనివాసరావు పెంటపాడు గేటు సెంటర్‌లో ఆయన కార్యాలయం వద్ద క్రోధి నామ సంవత్సర ఉగాది సందర్భంగా ఆయన తండ్రి బండారు కన్నయ్య, తల్లి బండారు సీతారావమ్మల జ్ఞాపకర్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ మనవడు జాగారపు రిషిత్ శ్రీకర్ చేతుల మీదుగా వృద్ధులకు, వితంతువులకు నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ నా తల్లిదండ్రులు చిన్ననాటి నుండి మా అన్నదమ్ములను ఎంతో గౌరవ మర్యాదలతో పెంచారని, ఉన్నంతలో కొంతమేరకు పేదలకు సేవ చేయాలని చెప్పేవారిని, అదే స్ఫూర్తితో ఈనాడు 50 మందికి సేవ చేసుకునే అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉందని తెలిపారు. ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కళింగ లక్ష్మణరావు మాట్లాడుతూ రైతు సంఘం నాయకులు బండారు



శ్రీనివాసరావు కొన్ని సంవత్సరాలుగా వారి తల్లిదండ్రుల జ్ఞాపకార్థం చేస్తున్నసేవలను కొనియాడారు. సమాజంలో ఆర్థికంగా బలపడిన ప్రతి ఒక్కరు నిరాశ్రయుల పట్ల సేవా నిరతి కలిగి ఉండాలని, పేదవారికి సహాయపడాలని విన్నవించారు. ఈకార్యక్రమంలోజాగారపు వంశీ, సురగాల రాంబాబు,నెరు సువెంకటకృష్ణ,కళింగ (పెద్ద)లక్ష్మణ రావు, మోర్ల రాజేష్, యజ్జల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రామన్న గూడెంలో జనసేనతో కండువా కప్పుకున్న వైఎస్ఆర్సిపి నాయకులు

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్:** తాడే పల్లిగూడెం మండలం వెంకట్రామ న్నగూడెం వైఎస్ఆర్సిపి నుంచి జనసేన లోకి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి, జనసేన ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో మంగళవారం పెద్ద ఎత్తున చేరారు.

ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అన్ని తానే వ్యవహరించి నిర్వీర్యం చేశాడని, గ్రామాల్లో కనీసం మౌలిక వసతులు కూడా కల్పించలేని స్థితిలో సర్పంచులు ఉన్నారని దుయ్యబట్టారు. ఇటు కౌలు రైతులను గాని, రైతులను గాని పట్టించుకోకుండా రైతుల పట్ల చిన్నచూపుచూశారని ఆరోపించారు.



గతంలో ఇదే కూటమి అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలు శరవేగంగా అభివృద్ధిలో దూసుకుపోయాయని ప్రజలంతా అదేకూటమిని మళ్లీ ప్రజలు కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని వైసీపీ నుంచి అన్ని గ్రామాల్లో నుంచి పెద్ద ఎత్తున జనసేనలో రావడం చాలా ఆనందదాయకం అని అన్నారు. జజ్జవరపు సుబ్రహ్మణ్యం బ్రదర్స్, నేలపల్లె నారాయణుడు, నాదెండ్ల శీను,బండారి చెన్నయ్య, మానుకొండ శ్రీను తదితరులు నాయకులు కార్యకర్తలు భారీగా జనసేన లోకి చేరారు.

## 11న మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

**ఏలూరు, మేజర్ న్యూస్:** ఆధునిక భారత సామాజిక విప్లవకారుడు మహాత్మ జ్యోతిబా పూలే 97వ జయంతిని ఏప్రిల్ 11వ తేదీ ఉదయం 10 గంటలకుజరుగుతుంది. ఏలూరు ఆర్ ఆర్పేట లోని బీసీ సబ్ ప్లాన్ ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు, జిల్లా కో కన్వీనర్ ఆగొల్ల వెంకట కృష్ణారావున ఒక ప్రకటనలోతెలిపారు.జయంతికార్యక్రమానికిబీసీ సంఘాల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరు కావలసిందిగా కోరారు.

## ఘనంగా శ్రీ క్రోధినామ సంవత్సర ఉగాది ఉత్సవం



**ఏలూరు,మేజర్‌న్యూస్:** వై.యమ్.హెచ్.ఏ హాలులో హిందూ యువజన సంఘం(వై.యమ్.హెచ్.ఎ) ఆధ్వర్యంలో శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది ఉత్సవము శాస్త్రోక్తంగా జరిగింది.
ముందుగా ఉగాది ఉత్సవాన్ని జ్యోతి ప్రకాశం– నటరాజ పూజతో ప్రారంభించారు.కార్యక్రమాలలో భాగంగా “బ్రహ్మశ్రీ” మైలవరపు లక్ష్మీనరసింహంచే ఉగాది పండుగ విశిష్టతపై ప్రవచనం, పంచాంగ పఠన కార్యక్రమం నిర్వహించారు. తదుపరి అధ్యక్షులు యర్రా సోమలింగేశ్వరరావు మాట్లాడుతూమనతెలుగువారి సంస్కృతి, సాంప్రదాయాలు పెంపొందించే కార్యక్రమాలు హిందూ యువజన సంఘం నిర్వహించడంఆనవాయితీగా వస్తున్నదని పేర్కొన్నారు. ప్రధాన కార్యదర్శి కళారత్న కెవి సత్యనారాయణ మాట్లాడుతూ శ్రీ క్రోధి నామ సంవత్సరంలో అందరికీ మేలు చేకూరాలని,అందరూ సంతోషకరమైన జనాన్ని గడపాలని ముఖ్యంగా కళాకారులు,కళా సంస్థలు తేజోమానంగా విరజిల్లుతూ సమాజకృషికి పాటుపడాలని పేర్కొన్నారు.అనంతరం సంస్థ పక్షాన లక్ష్మీ నరసింహ ని నూతన వస్త్రాలతో సత్కరించారు.

## చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి

- దోచుకున్న డబ్బుతో ఎన్నికల్లో గెలవాలని చూస్తున్న జగన్
- పొత్తు గెలవాలి... పాలన మారాలి
- కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే “పిల్లి”

**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్ :** మన భవిష్యత్.. మన పిల్లల భవిష్యత్ బాగుపడాలంటే చంద్రబాబును ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని నియోజక వర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. పొత్తు గెలవాలి.. పాలన మారాలి అన్న నినాదంతో టిడిపి, జనసేన, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు టిడిపి నియోజక వర్గ కోఆర్డినేటర్, రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి వెంట 50వ డివిజన్ లో కూటమి ఉమ్మడి అసెంబ్లీ పార్లమెంట్ అభ్యర్థులు పంతం నానాజీ, తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ కి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి ప్రతీ ఇంటికి వెళ్లి బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ పథకాలను వివరిస్తూ గ్లాస్ గుర్తుకు ఓటేయాలని ఓటర్లను అభ్యర్థించారు.ఈ సందర్భంగా నియోజక వర్గ కోఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణమూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంతలక్ష్మి మాట్లాడుతూ..రాష్ట్రంలో వైసిపి పాలనలో రాజకీయ నాయకులు ప్రశ్నించే హక్కు కోల్పోయారన్నారు. చంద్రబాబుకు వస్తున్న ప్రజాదరణ చూసి ఓర్వలేకే అక్రమంగా జైల్లో పెట్టారన్నారు. జగన్ అన్యాయంగా, అక్రమంగా దోచుకున్న డబ్బుతో రానున్న ఎన్నికల్లో గెలిచే ప్రయత్నం చేస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను తామే ఇస్తున్నామని అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. జగన్ చేసిన 12లక్షల కోట్ల అప్పుల్లో రెండు లక్షల కోట్ల మాత్రమే ప్రజలకు పంచారని, మిగిలిన సొమ్మంతా దోచుకున్నారాన్నారు. జగన్ అరాచక పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో కూటమి ఏర్పడిందన్నారు. పింఛన్ల పంపిణీలో వైసిపి నాటకాలు ఆడుతుందన్నారు. ఏప్రిల్ నెల నుండే అవ్వా తాతలకు 4వేల రూపాయలు పింఛను అందిస్తామని, వారు తీసుకున్న మూడు వేలకు అదనంగా మరో వెయ్యి జూలై నుండి ఇచ్చే పింఛనులో కలిపి అందిస్తామని చంద్రబాబు ప్రకటించారని అన్నారు. రాష్ట్ర అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరూ కూటమిని బలపరచాలని.. అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు.